క్లుప్తంగా

వర్రె నర్సమ్మకు పలువురి నివాళి



సర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి, వర్రె వెంకటేశ్వర్లు

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం మాజీ సర్పంచ్ వర్రె భిక్షం సతీమణి వర్రె నర్సమ్మ దశదిన కర్మను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, ఉస్మానియా యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి.బి.నర్సింహ, ఉమ్మడి జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షుడు పల్లెబోయిన కాశీరాములు, టీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్యాంసుందర్, విద్యావంతుల వేదిక ప్రతినిధులు చెలకాని వెంకట్‌యాదవ్, సింహాద్రి, ఈరమల్లు యాదవ్, రావుల భిక్షం, అయోధ్య, టి.మేఘారెడ్డి, వర్రె కవిత, సునీత, కె.సోంమల్లు, తుమ్మల వెంకటరెడ్డి, వర్రె శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, విష్ణు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుల అడుగుజాడల్లో నడవాలి

మోటకొండూర్: విప్లవ వీరుల అడుగుజాడల్లో నడవాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి జనార్దన్ అన్నారు. బుధవారం మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ నెల 9వ తేదీ వరకు నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో చిరబోయిన రాజయ్య, ఆర్ సీత, బాబు, రాఘవరెడ్డి, కుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలించొద్దని వినతి

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామ బిక్కేరు వాగు నుంచి ఇసుక తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ ఆ గ్రామస్తులు బుధవారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రణమల్ల సోమిరెడ్డి, పోతరబోయిన సత్యనారాయణ, దాచబోయిన రాములు, ఔరెల్ల కొమురయ్య, ఎర్ర ముత్తయ్య, గడ్డం వీరస్వామి, నాగార్జున, మల్లెబోయిన నర్సయ్య, పోతరబోయిన ఆంజనేయులు, బండెల యాదగిరి పాల్గొన్నారు.

సరిహద్దులో తనిఖీలు

సంస్థాన్ నారాయణపురం : మండల పరిధిలోని యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లా సరిహద్దు అయిన సాయిగోనిబావి వద్ద బుధవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆయన వెంట సిబ్బంది నరేష్ తదితరులున్నారు.

మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి

వలిగొండ: వ్యవసాయ పనులు చేసుకుంటున్న మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన వలిగొండ మండలంలోని సంగెంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన సామినేని నవీన్, నారాయణమ్మ దంపతులు. 6 సంవత్సరాల క్రితం వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలోని ఓ రైతు పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఒంటరిగా ఉన్న నారాయణమ్మపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. చికిత్స నిమిత్తం ఆమెను చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. దాడికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని ఆర్బన్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఆర్బన్ కాలనీకి చెందిన ముత్యాల హరీష్ (24) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుధీర్ కృష్ణ తెలిపారు. కాగా.. మృతుడు అవివాహితుడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు బుధవారం తెలిపారు. సుమారు 60 సంవత్సరాలు ఉంటాడని, ఎరుపు, నీలం రంగు చొక్కా, ఖాకీ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. భిక్షాటన చేస్తూ జీవనం సాగించే వ్యక్తిగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భువనగిరి ఏరియా ఆస్పత్రిలోని మార్చురీలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు చెప్పారు.

ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్రంలో ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివారెడ్డిగూడెం, రాంలింగంపల్లి, గౌస్‌కొండ, పెద్దరావులపల్లి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచు, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సర్పంచులు పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, రాములునాయక్, పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి, మట్ట బాలమణిసుదర్శన్, ఎంపీటీసీ బొక్క అమృతమ్మ ధర్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, పర్వతం అశోక్, రాజేందర్, మండల్ నర్సింహ, నరసాని నర్సిరెడ్డి, పీసర్ల రవీందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, రాజునాయక్, మైల శ్రీశైలం, ముత్యాల మహిపాల్‌రెడ్డి, వగ్గిళ్ల సుధాకర్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సంపత్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని కునూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకర్ల మురళి, ఉప సర్పంచ్ గుండ్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు పాశం మహేష్,మండల యూత్ అధ్యక్షులు మల్లె నాగేంద్రబాబు, బత్తిని సాయి, వెంకటేష్, సాయి, కష్ణా, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి : పట్టణంలోని 33,34వ వార్డుల్లో బుధవారం ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు అవంచిక క్రాంతి, గోమారి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, నాయకులు అంజత్ అలీ పాల్గొన్నారు.

బీబీనగర్: భువనగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి పైళ్ల శేఖర్‌రెడ్డికి మరోసారి ఓటు వేయాలని ఆయన సతీమణి వనితారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, గాదె కవితారెడ్డి, శ్యామల, మంజుల, గణేష్‌రెడ్డి, చంద్రశేఖర్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి



కండువా కప్పి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం బీఆర్‌ఎస్ యువ నాయకులు దామల ఉదయ్ చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూర్ మండలం గిరిబోయిన గూడెంకు చెందిన బోళ్ల వినోద్, జెనిగల మధు, లింగాల సాయి, దిలావర్‌పూర్‌కు చెందిన ముదుగుల రాజ్‌కుమార్, దండు మహేందర్, సీస మహేందర్, మోటకొండూర్‌కు చెందిన నాంపల్లి భాను, కొల్లూరి రాజు, బీరకాయల మధు, కాటేపల్లికి చెందిన గంధమల్ల శ్రీకాంత్, గంధమల్ల నాగరాజు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మదర్‌డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జిల్లా నాయకులు బైరోజు వెంకటచారి, మాజీ ఎంపీపీ కాలే మల్లేష్, శంకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన పలువురు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బత్తిని నవీన్, పవన్, దిలీప్, నరేష్, బీరయ్య, ఉపేందర్, రాజు ఉన్నారు. కార్యక్రమంలో కాలె మల్లేశం, శంకరయ్య, సురేందర్‌రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో అధికారులు గర్భిణులకు, బాలింతలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత బృందం కో–ఆర్డినేటర్ హర్ష, నికిత, భార్గవి, మనిషా, మంగమ్మ, మమత పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



భువనగిరిరూరల్ : కండువా కప్పుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని జియాపల్లి, జమీలాపేట, నెమురగొములు, రాయరావుపేట గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న శేఖర్‌రెడ్డి సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు తప్పా గ్రామాల్లో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, వేణుగౌడ్, అచ్చయ్య, రాజేశ్వర్, బస్వయ్య, రాజేందర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని కూనూరు గ్రామ బీఆర్‌ఎస్ వార్డు సభ్యుడు నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద, పాశం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలి

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లి, వెల్వర్తి, మొగిలిపాక, అక్కంపల్లి, కాంచనపల్లి గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు కుంభం శ్రీ రాం రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, రేసు బుచ్చిరెడ్డి, దేగల అంజయ్య, మామిడి సతి రెడ్డి, వీరారెడ్డి, మత్స్యగిరి, కృష్ణ, మల్లం వెంకటేశం, ఉక్కుర్తి స్వామి, భైరు సైదులు పాల్గొన్నారు.

గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, నర్సింహ, వెంకటేశం, మల్లారెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతం : ప్రభుత్వ విప్

• ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పుల్లాయిగూడెం, కూరెల్ల, రాఘవాపురం, దుప్పెల్లి, సర్వాపురం, లింగరాజుపల్లి, పల్లెర్ల, తుక్కాపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ప్రతి పనికి, ప్రతి అవసరానికి ఒక సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఆలేరు నియోజక వర్గ ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలుపించాలన్నారు. బీఆర్‌ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని రెండు సార్లు ఆశీర్వదించినట్లుగానే మూడోసారి కూడా ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలుపించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో డీఎల్‌డీపీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మోతె సోమిరెడ్డి, నార్మాక్స్ మాజీ డైరెక్టర్ మోతె పూలమ్మ, కల్లూరి రామచంద్రారెడ్డి, కొప్పుల హరిదీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, నిమ్మరెడ్డి వెంకటరెడ్డి, యాస ఇంద్రారెడ్డి, యాస కవిత, సోలిపురం అరుణ, స్రవంతి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని రుస్తాపురం, కొక్యతండా, పీర్యతండాలో బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, తేజస్వినిఖిల్, ఎంపీటీసీ వలుగుల నవీన్‌కుమార్ పాల్గన్నారు.

కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం రాబోతుందన్నారు. సమావేశంలో ప్రమోద్‌కుమార్, జహంగీర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

సివిల్ జడ్జికి సన్మానం

ఆలేరురూరల్: ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆలేరు బార్ అసోసియేషన్, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య అధ్వర్యంలో బుధవారం ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో గొట్టిపాముల బాబురావు, దువ్వు వీరస్వామి, గుర్ల స్వామి, జూకంటి రవీందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం హుండీలను బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా రూ.37,425 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బోళ్ల రామచంద్రు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మె లక్ష్మయ్య, ఎమ్మె మల్లేష్, పబ్బు స్వామి, బత్తిని సైదులు, దొగిపర్తి సంతోష్, పోలేపాక భిక్షపతి పాల్గొన్నారు.

ప్రజలు బీఆర్‌ఎస్‌ను నమ్మే స్థితిలో లేరు



మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: బీఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని. కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం, లప్పానాయక్ తండా, మైలార్ గడ్డ తండా, మల్లాపురం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, సర్పంచ్ బీర్ల శంకర్, ఉపసర్పంచ్, దుంబాల సురేఖ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖా యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. బొమ్మలరామారం మండలం కంచల్‌తండా, బండకాడిపల్లి, తుర్కపల్లి మండలం వేల్పుపల్లి, మాదాపూర్, గుండాల, ఆలేరు కు చెందిన పలువురు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు.

బొమ్మలరామారం : మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో బుధవారం బీర్ల అయిలయ్య గెలుపు కోసం సర్పంచ్ కళ, ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, సుద్దాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షం గౌడ్, ఉప్పలయ్య, మాజీ జెడ్పీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో తవిటి రాజు, కొంగరి మహేష్, తవిటి ప్రవీన్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మల్లేశం గౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



పండ్లు పంపిణీ చేస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

భువనగిరిటౌన్ : యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం డీవైఎఫ్‌ఐ 43వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా భువనగిరి మున్సిపల్ పరిధిలోని సహృదయ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించి ఇప్పుడు ఎన్నికల రాగానే తప్పుడు వాగ్దానాలు చేసి యువతను మోసం చేయాలని కుట్ర జరుగుతుందన్నారు. యువత హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, మాటూరు నాని గౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి ఖిలాపై బీజేపీ జెండా ఎగురవేయాలి

భువనగిరి : భువనగిరి ఖిలాపై బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని పోచమ్మవాడ, బ్రాహ్మణవాడ, రెడ్డివాడ, సమ్మద్ చౌరస్తా, నేతాజీ చౌరస్తాలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వంచెద్దుల బలరాం,కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవితా నర్సింహ్మాచారి, నల్లమాసు సుమ వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, బొర్ర రాకేష్, నాయకులు శివ,పట్నం శ్రీనివాస్, పట్నం కపిల్, పుల్ల శివ, భిక్షపతి, శ్రీశైలం, లావణ్య, సుమిత్ర, మల్లిక, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : మాట్లాడుతున్న సీఎన్ రెడ్డి

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

వలిగొండ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల ఎన్నికల ఇన్‌చార్జ్‌లు సీఎన్ రెడ్డి, ఏళ్ల చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చందా మహేందర్ గుప్తా, నాగెల్లి సుధాకర్ గౌడ్, దంతూరి సత్తయ్య, బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, భయ్యు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, మంద నర్సింహ, వెలిమినేటి వెంకటేశ్ రాములు, బోడిగె ఆనంద్, అంతటి పాండు, వెంకటేష్, మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి జన్మదినం



ఎంపీపీని సన్మానిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీపీకి శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, పాటి సుధాకర్‌రెడ్డి, బాలనర్సింహ, ముత్యాల మహిపాల్‌రెడ్డి, వగ్గిళ్ల సుధాకర్‌రెడ్డి, జిబ్లక్‌పల్లి ఉపసర్పంచ్ అర్ల లింగస్వామియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

తుర్కపల్లి: మండలంలోని నాగాయపల్లి ఎంపీటీసీ సంతోష్‌భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు బుధవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చిన్నలక్ష్మాపూర్ వార్డసభ్యులు రామావత్ నరేశ్, కేసరి శేఖర్, నాయకులు మోత్కువల్లి రవి, బీఆర్‌ఎస్ పాటిమట్రితండా అధ్యక్షుడు మూడవత్ చిన్ననాయక్, రామావత్ నరేశ్, హీరాలాల్, పరమేశ్, నిఖిల్, లక్ష్మన్, రాజు, నర్సింహ, బాలు, సంజీవులు, లక్ష్మరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కనకరాజు, జంగయ్య, అంజిరెడ్డి, లక్ష్మీపతి, పోచయ్య, రాజు, రాములు, సత్తయ్య, చంద్రయ్య, ప్రశాంత్, వెంకట్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.


జనంపల్లిలో..

రామన్నపేట : జనంపల్లి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చలమల్ల చెన్నకృష్ణారెడ్డిలు బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుకుడాల సత్తిరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చలమల్ల లింగారెడ్డి, పబ్బు వెంకటేశం, ఆగు సత్యనారాయణ, రేఖ సైదులు, సైదులు, రాములు, మల్లేశం పాల్గొన్నారు.

ఓటుహక్కుపై కళాజాతా

భువనగిరిటౌన్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం కళాకారులు తమ పాటల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో ప్రధానంగా రైతు బజార్, బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

పలువురికి డాక్టరేట్ పట్టాలు



భూదాన్‌పోచంపల్లి : డాక్టరేట్ పట్టా అందుకుంటున్న పున్న దామోదర్



రామన్నపేట : డాక్టరేట్ అందుకుంటున్న భరత్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు పున్న దామోదర్ డాక్టరేట్ అందుకున్నారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్, అడోబ్ ఐఎన్‌సీ (యూఎస్‌ఏ) సీఈఓ డాక్టర్ శాంతను నారాయెణ్ చేతుల మీదుగా పున్న దామోదర్ డాక్టరేట్‌ను అందుకొన్నారు. పున్న దామోదర్‌కు త్రివేణి సాహితీసంఘం ప్రతినిధులు తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, కర్నాటి బాలసుబ్రమణ్యం, గుంటి దయానంద్, గజ్జెల రామకృష్ణ, భోగ బాలసుబ్రమణ్యం, దోర్నాల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

మునిపంపుల వాసికి..

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు భరత్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో భరత్ డాక్టరేట్ అందుకున్నారు. కూనూరు రవికుమార్–రాములమ్మల చిన్న కుమారుడైన భరత్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ రామక్రిష్ణ పర్యవేక్షణలో డిజైన్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ కాంపాక్ట్ హై పెర్ఫార్మెన్స్ అంటెనాస్ ఫర్ మిల్లీమీటర్ వేవ్ అప్లికేషన్ అనే అంశంపై పరిశోధన చేశారు.



ఆలేరురూరల్ : డాక్టరేట్ అందుకుంటున్న తిరునగరి శ్రీనివాస్

తిరునగరి శ్రీనివాస్‌కు..

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణానికి చెందిన తిరునగరి శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. మంగళవారం రాత్రి జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో శ్రీనివాస్ డాక్టరేట్ అందుకున్నారు. శ్రీనివాస్‌ను పలువురు అధ్యాపకులు, నాయకులు, స్నేహితులు అభినందించారు.

గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం జనంపల్లి, ఇస్కిళ్ల, ఉత్తటూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధితోపాటు మేనిఫెస్టోలోని హామీలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పోచబోయిన మల్లేశం, సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, బందెల రాములు, నక్క యాదయ్య, బండ ఉపేందర్‌రెడ్డి, నడిగోటి క్రిష్ణ, వెంకట్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, జెట్టి సైదులు, జంగిలి నర్సింహ, కోళ్ల కిషన్, బద్దుల రవి, బత్తుల వెంకటేశం, నక్క నరేందర్, పోతరాజు సాయి, జాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్య గెలవాలని పూజలు

రామన్నపేట : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలవాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బందెల రాములు, ఎస్‌కే చాంద్, రఘు, ఎండీ యాకుబ్, నర్సింహ, రాజు, రవి, బాలయ్య, కల్యాణ్, రాజేష్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

చౌటుప్పల్ : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్, కౌన్సిలర్లు నాగరాజు, సుల్తాన్ రాజు, బొడిగె అరుణబాలకృష్ణ, తాడూరి శిరీషపరమేష్, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఊడుగు మల్లేష్, నవీన్ రెడ్డి, ముత్యాలు, లింగస్వామి, మలిగె బాలకృష్ణ, గునమోని మల్లేష్, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

రాజాపేట : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి గెలవాలని కోరుతూ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఠాకూర్ ప్రమోద్ సింగ్ ఆధ్వర్యంలో మండలంలోని జాల గ్రామం నుంచి యాదగిరిగుట్ట వరకు పలువురు యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సెక్రెటరీ జనరల్ భాస్కర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, జశ్వంత్, యువజన నాయకుడు బిల్లకుదురు రాజు, నాయకులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిపై చర్య తీసుకోవాలి

చౌటుప్పల్ : మెదక్ ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, సర్పంచ్‌లు చౌట వేణుగోపాల్, ఎలువర్తి యాదగిరి, శ్రీనివాస్, గుండెబోయిన వెంకటేష్, బాలరాజు, నవీన్‌రెడ్డి, కృష్ణ, మహేష్, వెంకటేష్, శివ, సురేష్, లింగం పాల్గొన్నారు.